నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
3-9-2024
పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## అప్పన్న స్వామికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం..



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

విశాఖపట్నం జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న స్వామికి రికార్డుస్థాయిలో ఆదాయం సమకూరింది. ఆలయ పరకామణిలో ఈవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో హుండీ ఆదాయం లెక్కించారు. 30 రోజులకు గాను భక్తులు కానుకల రూపంలో సమర్పించిన నగదు మొత్తం 2 కోట్ల 42 లక్షల 40 వేల ఆరు వందల రూపాయలు 143 గ్రాముల బంగారం, 13.50 కేజీల వెండిని భక్తులు కానుకల రూపంలో హుండీలో సమకూరినట్లు ఈవో తెలిపారు. సింహాచలం హుండీల ద్వారా రోజువారీ సగటున ఆదాయం రూ.7లక్షల 34వేల 565 మిగతా 2లో

## ఎమినిటి కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వర్తించండి




### జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

వార్డు సచివాలయ ఎమినిటి కార్యదర్శుల వద్ద సచివాలయం పరిధిలోని వివరాలు పూర్తిగా తెలిసి ఉండడంతో పాటు విధులు సక్రమముగా నిర్వర్తించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. సోమవారం వి.ఎం.ఆర్.డి.ఎ.హెరీనా చిల్డ్రన్ థియేటర్ లో నగర పరిధిలో ఎమినిటి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ఇంజినీరింగ్ విభాగం పెద్ద సైన్యమే ఉన్నా ప్రతి ఒక్కరూ సరిగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం లేదని, అందువలన వారికి సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక వసతుల పై అవగాహన లేకపోతుందని తెలిపారు. వార్డు సచివాలయ పరిధిలో ఎన్ని వీధి దీపాలు ఉన్నాయి ఎన్ని వెలగలేదు ఎన్ని వెలుగుతున్నాయి, అలాగే బిటి, సిసి రోడ్ల విస్తరణ, గెడ్డలు, కాలువలు, యు.జి.డి కనెక్షన్ల వాటి విస్తీరణ, మురుగు పోయే దిశ, ఖాళీ ప్రదేశాలు, తాగునీరు కనెక్షన్లు మొదలైన పూర్తి వివరాలు తెలిసి ఉండడంతోపాటు అవి మరమ్మతులు అయినట్లుయితే వాటికి అయ్యే నిర్వహణ ఖర్చు అంచనాలుతో సిద్ధంగా ఉంచుకోవాలని, పై అధికారులు వచ్చినప్పుడు వెంటనే అడిగిన విషయాలు చెప్పగలిగేలా ఉండాలని ఆదేశించారు. రోడ్లు వేసేటప్పుడు ప్రతి ఎమినిటి కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన సరిగా చేయడం లేదని నూతనంగా నిర్మించిన రోడ్లపై నీరు నిల్వ కనిపిస్తుందని ఇటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా చూడాలని ఆదేశించారు. కాలువలు, గెడ్డలు పై తాగునీటి పైపులైన్లు క్రాసింగ్లను గుర్తించి వాటిని సరి చేయాలని, యూజీడి కనెక్షన్లు ఉన్న ప్రాంతాలలో వాటి కనెక్షన్లు తీసుకునేలా ఆ ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని కార్యదర్శులను కమీషనరు ఆదేశించారు. నగరంలో మిగతా 2లో

## విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై
# లేజర్ షో ప్రదర్శన అద్భుతం




### విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్తూపం పై ఈస్టరన్ నావెల్ కమాండ్ యొక్క వీరోచిత యుద్ధ విజయాలకు సంబంధించి అద్భుతమైన లేజర్ షోను ఈస్టర్న్ నేవెల్ కమాండ్, జీవీఎంసీ సంయుక్తంగా నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ సోమవారం పేర్కొన్నారు. భారత నౌకాదళ చీఫ్ నేవల్ కమాండర్ రాజేష్ పెండార్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళ అద్భుత విజయాల మిగతా 2లో





## ఆర్బీఐ ఆధ్వర్యంలో 19 నుంచి క్విజ్ పోటీలు

### సెప్టెంబర్ 17లోపు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచన
### -ఎల్డీఎంతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



2లో

### ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి
## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

దివంగత నేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు ఆర్కే బీచ్ పార్క్ హోటల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాజీ మంత్రి అమర్నాథ్ శాసనసభ్యులు కన్నబాబు గొల్ల బాబూరావు తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ఉత్తర నియోజకవర్గం డిప్యూటీ మేయర్లు కార్పొరేటర్లు తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మిగతా 2లో

## నగరంలో పవన్ కళ్యాణ్ కళాపీఠం ప్రారంభం

### ట్రోఫీ లోగో ఆవిష్కరణ -పవన్ సేవలు ప్రసంసనీయం.. కంచర్ల



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

మహావిశాఖ నగరంలో ప్రముఖ సినీనటుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించు కొని సోమవారం పవన్ కళ్యాణ్ కళాపీఠం సంస్థ అట్టహాసంగా ప్రారంభమైంది. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఈ కళాపీఠం ఆవిర్భావానికి సంబంధించిన లోగోను, ట్రోఫీను ఏపి ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు, జనసేన నాయకులు కందుల నాగరాజు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిధిగా హాజరైన కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ సినీ రంగంలో, రాజకీయ రంగంలో పవన్ కళ్యాణ్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా పవన్ అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై తక్షణమే స్పందించడంతో పాటు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం గర్వించదగ్గ విషయమన్నారు. రాజకీయాల్లో చెప్పి రాణించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కంచర్ల ఆకాంక్షించారు. గౌరవ అతిధులుగా హాజరైన కందుల నాగరాజు, గంట్ల శ్రీను బాబులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి కళాపరిషత్ ఏర్పాటు కావడం, ఆ సంస్థ పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కళాపీఠం ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని వీరు కోరారు. పవన్ కళ్యాణ్ సినీ రాజకీయ రంగాల్లో తనకంటూ ప్రత్యేకంగా చెరగని ముద్ర వేసుకున్నారని వీరు కొనియాడారు. ఈ సంస్థ గౌరవ అధ్యక్షులు గెంబలి జగదీష్, అధ్యక్షులు మెరుపు వరప్రసాద్, కార్యదర్శి పీలా హరిప్రసాద్, గంటి మురళీధర్, సినీనటుడు రవితేజ, కోరియోగ్రాఫర్ ఆర్.నాగరాజుపట్నాయక్, కన్వీనర్ కె.ఇందిరా ప్రియదర్శిని తదితరులు పవన్ కళ్యాణ్ కళాపీఠం ఆవిర్భావం, ఆయా కార్యక్రమాల పై ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిధులను గెంబలి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు నిర్వహించిన మెగా సంగీత విభావరి అలరించింది.

## అప్పన్నను దర్శించుకున్న వాసుపల్లి దంపతులు



2లో

## అక్కయ్యపాలెంలోవైఎస్ విగ్రహం కూల్చివేత

### కూటమి నేతల పనేనన్న వైసీపీ నాయకులు
### -ఫిర్యాదిస్తే కేసు నమోదు చేస్తామన్న పోలీసులు
### -అధికార పార్టీల దౌర్జన్యకాండ అన్న కేకే రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్రెడ్డి 15వ వర్ధంతి రోజునే విశాఖలో దారుణం చోటు చేసుకుంది. అక్కయ్యపాలెం శివరామి రెడ్డి స్వీట్స్ సమీపంలోని నాలుగేళ్ల క్రితం వైసీపీ యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి దాటాక ధ్వంసం చేశారు. విగ్రహం తల, మొండెం పగలగొట్టి, దిమ్మెను మాత్రం అలానే ఉంచేశారు. సోమవారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, వైసీపీ శ్రేణులు భారీగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీ సులకు సమాచారమివ్వడంతో సీఐ విజయ్కుమార్, ఎస్ఐ వెంక “ట్రావు, సిబ్బంది అక్కడకు చేరుకుని వివరాలు ఆరా తీశారు. విగ్రహాన్ని మిగతా 2లో



## వైఎస్సార్ ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ!

### శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ -విశాఖలో మహానేతకు ఘన నివాళి



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సందర్భంగా సోమవారం విశాఖ పట్నం బీచ్రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి వైఎస ఆర్సీపీ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు బొత్స మాట్లాడుతూ వైఎస్సా ర్కు వున్న ప్రజాదరణ దేశంలో మరే సీఎంకు లేద న్నారు. వైఎస్ పేరు చెప్పగానే అనేక సంక్షేమ పథకాలు గుర్తొస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ హయాంలో మిగతా 2లో

## సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

వన మహోత్సవంలో భాగంగా ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఏయు అవుట్ గేటు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగి నది సంఘ సభ్యులు పీతల అమరేంద్ర, ఓమ్మి నూక రాజు, బండారి దేముడు, సాయి బలరాం, ఆవల రమేష్, పైడి రాజు, సోమేశ్, గణేష్, చిరంజీవి గణేష్, యాసిన్ బాబా, ఈశ్వరరావు పాల్గొన్నారు

## హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్, కమాటీను సస్పెండ్

### ఏటి డబ్ల్యూఓ, ఉపాధ్యాయులపై ఆగ్రహం -ఆదివారం రాత్రి బంధ వీధి ఆశ్రమం పాఠశాల తనిఖీ చేసిన పి.ఓ.

జి,మాడుగుల సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్



ఆశ్రమ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు. మండలంలోని బంధ వీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు అదృశమయ్యారని తెలుసుకొని ఆదివారం రాత్రి 10 గంటలకు ఆశ్రమ పాఠశాల ను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ బాధ్యరాహిత్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ఐ. కొండలరావు, ఏటిడబ్ల్యూఓ తిరుపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిడి, ఏటిడబ్ల్యూఓ ఆశ్రమ పాఠశాలను సక్రమంగా పర్యవేక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికల అదృశ్యంపై సంబంధం ఉన్న దుంబ్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, మిగతా 2లో

## గిరిజనులకు జీడి మొక్కల తంట

### మొక్కలను రోడ్డుపై వదిలేయడంతో గిరిజన రైతుల పాట్లు



పార్వతిపురం రూరల్ సెప్టెంబర్ 2 (మేజర్ న్యూస్)

అమాయక గిరిజనులంటే అందరికీ చిన్న చూపే. లబ్ధిదారులకు నేరుగా అందించాల్సిన జీడిమొక్కలను ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నడిరోడ్డుపై మొక్కలను పడేసి వెళ్లిపోయారు. ఆ మొక్కలను కంటికి రెప్పలా చూస్తూ జీవన ఉపాధి పొందాలి అన్న గిరి రైతులు వాటిని ఇతర వాహనంలో వారి వారి స్వగ్రామాలకు భద్రంగా తరలించుకున్నారు. వాస్తవానికి మండలానికి సంబంధించి గంగాపురం పంచాయతీ మిగతా 2లో

## ట్రాన్స్ ఫార్మర్స్ చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం బ్యూరో , మేజర్ న్యూస్

విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, చీపురుపల్లి, ఆంధ్ర, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్స్ ను చోరీ చేసిన బృందంలోని చీపురుపల్లి మండలం పేరిపి గ్రామానికి చెందిన ఎలక గణేష్ (25సం.లు) అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి రూ. 1.50 లక్షల విలువైన రాగి, అల్యూమినియం దిమ్మలను రికవరీ చేసినట్లుగా సెప్టెంబరు 2న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - నెల్లిమర్ల మండలం కొండవెలగాడ, కొత్తపేట, గుషిని, పారసాం, చంద్రంపేట గ్రామాల్లో వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు వారు ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్స్ చోరీలకు గురయ్యాయి. అదే విధంగా పూసపాటిరేగ, డెంకాడ, చీపురుపల్లి, ఆంధ్ర, బొబ్బిలి పోలీసు స్టేషను పరిధిలో కూడా ఇదే తరహా నేరాలు జరగడంతో, తీవ్రంగా పరిగణించి, అప్రమత్తమై, నిందితులను పట్టుకొని, నేరాలకు అడ్డుకట్ట వేయాలని విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావును ఆదేశించడంతో, సిసిఎస్ సిఐ ఎ.సత్యన్నారాయణ, భోగాపురం సిఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టామన్నారు. సిసిఎస్ మిగతా 2లో

## ఎన్.టి.ఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవలపై ఫిర్యాదులు వస్తే చర్యలు



విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్

నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఎన్.టి.ఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవల పై ఆరోగ్య సేవలు పొందిన వారి నుండి ఫిర్యాదులు వస్తే ఆసుపత్రుల పై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఐ.వి.ఆర్.ఎస్. కాల్స్ లో ఫీడ్ బ్యాక్ నెగటివ్‌గా వస్తే సహించేది లేదని స్పష్టం చేసారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ డిసిప్లినరి కమిటీ సమావేశం కలెక్టర్ ఆధ్వర్యం లో నిర్వహించారు. జిల్లాలో 23 నెట్వర్క్ ఆసుపత్రులుండగా మిగతా 2లో

# మాజీ సీఎం స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి ..!!

పలాస, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్



శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం భేతాళపురం గ్రామంలో ఏపీ మాజీ సీఎం స్వర్గీయ శ్రీ.వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి వర్యులు డా.అప్పలరాజు ఆదేశాలు మేరకు సర్పంచ్ మామిడి సింహాద్రి అధ్యక్షతన నివాళులు అర్పించిన భేతాళపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఈ సందర్భంగా డా.వై.యస్.ఆర్.ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత మూడు రోజులు నుంచి భారీ వర్షాలు పడుతున్న కారణంగా 9 మంది మృతి చెందిన వారికి ముందుగా నివాళులు అర్పిస్తూన్నాము. పేదల తలరాతలను మార్చిన విధాత,చరిత్రలో విన్న రామ రాజ్యాన్ని కళ్ళ ముందు చూపించిన స్ఫూర్తి ప్రదాత మన వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు వై.యస్.రాజశేఖర్ రెడ్డి కి ఘనమైన నివాళి అర్పిస్తున్నాం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెట్టించిన ఘనత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రియతమ నాయకులు రాజశేఖర్ రెడ్డి మనల్ని వదిలి వెళ్ళిన తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆయన ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేయలేదు. విలువలకు విశ్వసనీయతకు పెద్దపీట వేసిన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలకు సంక్షేమ పాలన అందజేససిన వ్యక్తి మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ.వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి లాంటి వ్యక్తి మన అందరిని వదిలి వెళ్లటం ఆంధ్ర రాష్ట్ర ప్రజల శాపం అయితే, జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి ఆంధ్ర రాష్ట్రానికి పరిపాలన బాధ్యతలు స్వీకరించడం ప్రజల పాలిట వరం అయ్యింది. వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి గారికి మరోసారి అండగా నిలిచి సంపూర్ణ మద్దతు అందించాలి. రాజశేఖర్ రెడ్డి గారి చల్లని దీవెనలు మన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రజానీకానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా ఉంటాయి. వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి ఆత్మ శాంతి కోసం సర్వమత ప్రార్ధనలు నిర్వహించిన వారందరికీ, నివాళులర్పించడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, పి.ఎ.సి.యస్ చైర్మన్ సోర్ర ఢిల్లీశ్వరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు టి.దామోదర్,మాజీ సర్పంచ్ గుంటు పార్వతి,గుంటు లింగరాజు,వార్డ్ మెంబెర్ సంగారు కృష్ణా రావు,ఎమ్.రుషి, కె.మోహన్ రావు,ఆర్.సింహాచలం, కె.రామస్వామి,గుంటు కపిల్,జె.పాపారావు, జె.నారాయణ,పి.రూపారావు,టి.అప్పలస్వామి,కోడ శ్రీనివాస్, బైపల్లి నారాయణ,గుంటు రామస్వామి తదితరులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తుఫానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పద్మనాభం , సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్

పద్మనాభం మండలానికి తుఫాను సంరక్షణ ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ డి.సునీత మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫానుకి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలను ఆమె వివరించారు. అలాగే నదులలోకి పశువులను మేతకు వెళ్లకుండా రైతులను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. అనంతరం అధికారుల బృందం పలు గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ విజయకుమార్, తహశీల్దారు ఎం.ఆనందకుమార్,అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్



ఈరోజు ఆంధ్ర యూనివర్సిటీ వద్ద పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ కటింగ్, వృద్ధులకు పండ్లు పంపిణీ ఏయు విద్యార్థి నాయకులు సమయం హేమంత కుమార్, బోధ నేతర సిబ్బంది పి. శ్రీనివాస్,ఏ.రమణ, శోభైల నాగరాజు, వల్లి శ్రీను, ఎం. చిరంజీవి,ఎన్.కనకరాజు, దేముడు, ఎంఎన్ శ్రీనివాస్, సూరి తదితరులు ఘనంగా జరిపారు. ముఖ్యంగా ఏయూ తో పాటు అన్ని విశ్వవిద్యాలయాలలో అన్నా క్యాంటీన్లు ప్రారంభించి, బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు చేయాలని, గతంలో ఎత్తివేసిన కోర్సులు ప్రారంభించాలని, ఏ యూ లో హాస్టల్ డైలీ వేజ్ గా ఉన్న వారిని 28 దేస్ గా క్రమబద్ధీకరణ చేయాలని, 28 దేస్ గా పని చేస్తున్న వారిని టైం స్కేల్ గా పదోన్నతి ఇవ్వాలని, టైం స్కేల్ గా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని,గ్రూప్ టు మెయిన్స్ పరీక్ష తేదీలను విడుదల చేసి, గత గ్రూప్ వన్ మెయిన్స్ కు ఎంపిక 1:100గా మరల విడుదల చేయాలని, 2023 లో కానిస్టేబుల్ రాత పరీక్ష రాసిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు వేసి తదుపరి పరీక్షలకు అనుమతించాలని, రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డులను ఆర్టీసీ తరహాలో ప్రభుత్వంలో విలీనం చేయాలని,నమ్మి ఓట్లు వేసిన విద్యార్థుల,నిరుద్యోగుల, ఉద్యోగుల,సామాన్య ప్రజల సమస్యలు తీర్చాలన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం సెప్టెంబరు 10న రాష్ట్ర వ్యాప్త రాస్తారోకో



## విశాఖ స్టీల్‌ను బ్రతికించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

గత ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం నిజాయితీగా కృషి చేయలేదు. దానివలన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉత్పత్తిని 73లక్షల నుండి 45లక్షలకు తగ్గించింది. 5వేల మందిని రిటైర్‌మెంట్ లేదా యాజమాన్యం తగ్గించింది. ఇప్పుడు 4వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని నిర్ణయించింది. మరో 1500 మందిని వి.ఆర్.ఎస్ పేరుతో బయటకు పంపడానికి రూ?1261 కోట్లు కేటాయించింది. ముడిసరుకు కొనడానికి డబ్బులు లేవు కాని కార్మికులను బయటకు నెట్టడానికి డబ్బులెలా వచ్చాయి? ఉద్యోగులకు ఉన్న హక్కులన్నీ తీసివేస్తున్నది. జీతాలు సకాలంలో చెల్లించడం లేదు. కావాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం మైండ్‌గేమ్ ఆడుతున్నది. దేశంలోని 32మంది ప్రాణాలు బలిదానం చేసి సాధించుకున్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్‌ప్లాంట్. రాష్ట్ర పరిశ్రమలకు మణిహారం విశాఖ స్టీల్. గత ప్రభుత్వం నిజాయితీగా పనిచేయకపోయినా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లు ఐక్యంగా పోరాడి ప్రైవేట్ కాకుండా అడ్డుకోవడం వల్ల రక్షించుకున్నాం. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ఇప్పటివరకు ఒక్క శాతం కూడా ప్రైవేట్ చేయడం సాధ్యం కాలేదు నేడు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా ముంచివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రచేస్తున్నది. ప్రతిరోజూ విశాఖ స్టీల్‌కు 15కోట్లు నష్టాలు తెప్పిస్తున్నది. విశాఖ స్టీల్ నాణ్యతకు మారుపేరు ఎంత ఉత్పత్తి పెంచితే దేశంలో ఇతర స్టీల్‌ప్లాంట్ల కంటే అత్యధిక లాభాలార్జించవచ్చు. ప్రపంచంలోనే అత్యంత ఇనుప ఖనిజం ఉన్న దేశం మనది. స్టీల్ శాఖా మంత్రి క్రిందే నేరుగా ముడిఖనిజం ఉన్న గనుల శాఖ కూడా ఉన్నది. కానీ కొనుక్కోవడానికి కూడా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అందుబాటులో లేకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నది. సొంతగనులు ఉన్న ఇతర స్టీల్‌ప్లాంట్‌లకు ఒకటన్ను ఉక్కు ఖనిజం రూ.500లకే వస్తోంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రతి టన్ను రూ?5వేలుకు పైగా చెల్లించుకుంటున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు జూన్11న వచ్చిన కేంద్ర మంత్రి ప్లాంట్‌ను ప్రైవేట్ చేయబోమని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సొంతగనులు సమకూర్చలేదు. స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో విలీనం చేయలేదు. కనీసం ఎన్.ఎం.డి.సి నుండి ఖనిజం కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల నుండి అప్పులు తీసుకోవడానికి గ్యారంటీ ఇవ్వకపోవడం నేడు ప్లాంట్‌ను కృంగతీస్తున్నాయి. ప్రధానమంత్రిని విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ మంత్రి కుమార్ స్వామిని, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. కానీ ఫలితం శూన్యం. గత రెండునెలల్లో విశాఖ స్టీల్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. తేది 23%-7-%2021 వై.ఎస్.ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండగా టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు పోరాటకమిటీకి అండగా ఉంటామని లేఖ ఇచ్చారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు ప్రతిరోజూ పరిస్థితి దిగజారుతున్నా ఆ స్థాయిలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేకపోవడం సరైనది కాదు. అందుకే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ తేది 10%-9-%2024న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో చేయాలని రాష్ట్ర ప్రజలకు, కార్మిక సంఘాలకు, రైతు తదితర ప్రజాసంఘాలకు, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా వత్తిడి తెచ్చి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాలని కోరుతున్నాము.

# చిల్లపేట లో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

తగరపువలస, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్



దివంగత మహానేత రైతుబంధువుడు అపర భగీరథుడు పేదల పాలిట పెన్నిధి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలలో జరగని ముద్ర మన ప్రియతమ నాయకులు ఆంధ్రుల ఆశాజ్యోతి మకుటం లేని మహారాజు సంక్షేమ సారధి అభివృద్ధి వారిది మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన మంచిని స్మరించుకుంటూ సోమవారం భీమిలి జోన్ జీవీఎంసీ రెండో వార్డ్ స్థానిక చిల్లపేట గ్రామంలో జీవీఎంసీ రెండో వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జోహార్ వైయస్ఆర్ వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బింగి హరి కిరణ్ రెడ్డి రెడ్డి, సీనియర్ నాయకులు చిల్ల బాబ్బయ్య రెడ్డి, వార్డు అధ్యక్షులు జీరు వేణుగోపాల్ రెడ్డి,సరగడ శివాంజనేయరెడ్డి,మునకల ఆదినారాయణ రెడ్డి,దల్లి అప్పల రెడ్డి చిల్ల గణేష్ రెడ్డి,జీరు వెంకట అప్పల రెడ్డి,చిల్ల సూరి నరసయ్య రెడ్డి, చిల్ల సూరిబాబు రెడ్డి, జీరూ అబ్బిరెడ్డి,చిల్ల గోపాల్ రెడ్డి, చిల్ల రామ కృష్ణ,చిల్ల సూర్యం రెడ్డి, చిల్ల పెద్ద వెంకటరావు,జీరు రామురెడ్డి,చిల్ల రామురెడ్డి, జీరు ప్రసాద్ రెడ్డి, సరగడ శేఖర్ రెడ్డి,సిరపు హేమంత్,సరగడ వీరుబాబు,ఉప్పాడ ప్రసాద్, చిల్ల ఏర్రయ్య రెడ్డి, ఉప్పాడ ఎర్రయ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై ..

(మొదటి పేజీ తరువాయి)

పరంపరను ప్రదర్శన రూపంలో ఈ లేజర్ షో ద్వారా విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై ఈస్టర్న్ నేవల్ కమాండ్, జీవీఎంసీ సంయుక్తంగా ప్రతివారం ప్రదర్శించేందుకు ప్రణాళికలు చేపట్టడం జరిగినదని, ఇటువంటి చరిత్ర కలిగిన అద్భుత విజయాలను విశాఖ నగర ప్రజలు, విహారయాత్రికలకు, లేజర్ షో ద్వారా ఇంగ్లీషు, తెలుగులో కూడా త్వరలో ప్రతివారం ప్రదర్శించబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటే కుమారి, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, విశాఖ పోలీస్ కమిషనర్ ఎస్. భాగ్చి, నేవెల్ అధికారులు, జీవీఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న స్వామికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం..

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలుగా వచ్చిందని అన్నారు. వీటితో పాటు విదేశీ కరెన్సీ కూడా వచ్చిందన్నారు. అప్పన్న హుండీలో యూఏఈకి చెందిన 335 దీరమ్స్, ఒమన్ కు చెందిన 302 బైసాలు, మలేషియాకు చెందిన 51 రింగెట్స్, అమెరికాకు చెందిన 270 డాలర్లు, సౌదీ అరేబియాకు చెందిన 11 రియల్స్, కువైట్‌కు చెందిన 335 దీనార్లు, 84 సింగపూర్ డాలర్లు హుండీల ద్వారా సమకూరాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# ఎమినిటి కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వర్తించండి

(మొదటి పేజీ తరువాయి)

39 కాలువల ద్వారా మురుగు, వ్యర్థాలు నేరుగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎస్టీపీలు తయారయ్యే వరకు వ్యర్థాలను నిరోధించేందుకు ఆయా ప్రాంతాలలో గెడ్డలపై జాలీలు అమర్చి నీరు మాత్రమే సముద్రం లో కలిసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాత్రి 6 గంటల నుండి 9 గంటల వరకు సచివాలయం పరిధిలో ఎన్ని వీధిలైట్లు వెలుగుతున్నాయో ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వీధిలైట్లు ఎన్ని వెలగలేదో ఆ వివరాలను కాంట్రాక్టరు, అధికారులకు తెలియపరచి సరిచేయాలన్నారు. ఖాళీ ప్రదేశాలలో ఆక్రమణలు లేకుండా అలాగే వ్యర్థాలు వేయకుండా ఉండేందుకు ఆ ప్రాంతంలో ప్రహరీకి బదులు చిక్కటి గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా అంచనాల సిద్ధంగా ఉంచుకోవాలని కార్యదర్శులకు కమిషనర్ ఆదేశించారు. మరో 3 లేదా 4 రోజులలో సమావేశము ఏర్పాటు చేస్తానని, అప్పటికి మీ పరిధిలోని ప్రతీ సమస్య పూర్తిగా తెలిసివుండడంతో పాటు ప్రజల నుండి వచ్చే అర్జీలు (%ా+=ా%) పెండింగు వుండరాదని హెచ్చరించారు. ముందుగా జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ ఎమినిటి కార్యదర్శుల విధులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమీక్షలో జీవీఎంసీ పరివేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, ఎమినిటి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ ఆధ్వర్యంలో 19 నుంచి క్విజ్ పోటీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 90 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు ఈ నెల 19వ తేదీ నుంచి ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కనీసం ఇద్దరు చొప్పున టీంగా ఏర్పడి సెప్టెంబర్ 17వ తేదీ లోగా https://www.rbi90quiz.in వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 19వ తేదీ నుంచి క్విజ్ పోటీలు జరుగుతాయని వివరించారు. జాతీయ, జోనల్, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఉంటాయన్నారు. జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ.10 లక్షలు, రూ.8 లక్షలు, రూ.6 లక్షలు చొప్పున, జోనల్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ.5 లక్షలు, రూ.4 లక్షలు, రూ.3 లక్షల చొప్పున నగదు బహుమతులు అందజేస్తారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృ తీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ.2 లక్షలు, రూ.1.5 లక్షలు, రూ.లక్ష చొప్పున బహుమతులు ఉంటాయని వెల్లడించారు. విద్యార్థుల్లో రిజర్వు బ్యాంక్, ఆర్థిక పర్యావరణ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్డీఎం తెలిపారు.

# ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ..

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో అభివృద్ధికి అనునిత్యం పాటుపడ్డారని, అలాగే విశాఖ అభివృద్ధికి ఆయన కృషి ఎనలేనిదని, ఆయన కృషితో బిఆర్‌టిఎస్ కారిడారు అభివృద్ధి జరిగిందని అనేక ప్లే ఓవర్లు విశాలమైన రోడ్లు విశాఖ తీర ప్రాంత అభివృద్ధి జరిగిందని, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజల గుండెల్లో గుర్తుండిపోయారని కొనియాడారు.

# అప్పన్నను దర్శించుకున్న వాసుపల్లి దంపతులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ సింహాచలం లక్ష్మీనృసింహ స్వామిని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకుని తులసిమాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకుని శ్రీ సింహాద్రి అప్పన్నను వేడుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ద్వయవతార రూపుడైనా శ్రీ సింహాచల స్వామిని దర్శించుకోవడం ఎంతో ముక్తిని కలిగిస్తుందన్నారు. ఆయన ఉగ్ర అవతారం విశాఖ సింహాచలంలో చల్లని చందనంలో దర్శనమివ్వడం మన అదృష్టమన్నారు.

# అక్కయ్యపాలెంలోవైఎస్ విగ్రహం కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

పక్కకు తీయించి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అక్కడి సీసీ కెమెరాల ఫుటేజీని సేకరించినట్టు తెలిసింది. ఈ ఘటనపై ఇంకా ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదిస్తే కేసు నమోదు చేస్తామని సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

## కచ్చితంగా కూటమి నేతల పనే..

వైఎస్ విగ్రహం ధ్వంసం పని కచ్చితంగా కూటమి నేతల పనేనని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆదివారం రాత్రి ఇక్కడ రెండు వర్గాల మధ్య తగాదా జరిగిందని, ఆ తర్వాతే ఈ సంఘటన జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్, విశాఖ ఉత్తర వైసీపీ ఇన్చార్జి కేకే రాజు, స్థానిక కార్పొరేటర్లు, వైసీపీ నేతలు, పార్టీ అభిమానులు అక్కడకు చేరుకున్నారు. ఏపీ ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని వైఎస్ విగ్రహాన్ని కూల్చివేసి పిరికిపందలు తమ పంతం నెగ్గించుకున్నారని, వారిని వదిలేది లేదన్నారు. అభిమానులు ఏర్పాటు చేసుకున్న విగ్రహంపైనా కూటమి నేతలు ధ్వంసరచనకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సహా పార్టీ అగ్రనేతల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లామన్నారు. త్వరలో విగ్రహాన్ని యథాలాపంగా ప్రతిష్టి స్తామన్నారు. ఇటీవలే జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించారని, ఇప్పుడు మళ్లీ జరిగిన రెండో ఘటనపై ప్రజలూ ఆగ్రహంతోనే ఉన్నారని తెలిపారు.

## వైఎస్సార్ ఒక వ్యక్తి కాదు.. వ్యవస్థ!

(మొదటి పేజీ తరువాయి)

మేలు జరిగిందన్నారు. వైఎస్ ఆశయాలను మేమంతా కలిసి ముందుకు తీసుకువెళ్తామన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, వైసీపీ నాయకులు గొల్ల బాబురావు, కేకే రాజు, గుడివాడ అమర్ నాథ్, వరుదు కల్యాణి, తిప్పల గురుమూర్తి రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, భాగ్యలక్ష్మి, కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్, కమాటీను సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులను పాఠశాలను విడిచి బయటికి ఎందుకు వెళ్లారని ఆరా తీశారు. బంధ వీధి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .సుమిత్ర,, డిప్యూటీ వార్డెన్ జానకి, కమాటి పద్మావతులను సస్పెండ్ చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా భారత్ గ్యాస్ కంపెనీలో పని చేస్తున్న చిన్న బాబు, గోపీచంద్ పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిమాడుగుల ఎస్సై ను పి. ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ .కొండలరావు, ఏ టి డబ్ల్యూ ఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్స్ చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నెల్లిమర్ల ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి సెప్టెంబరు 2న ఉదయం మిమ్స్ ఆసుపత్రి సమీపంలో వాహన తనిఖీలు చేపడుతుండగా, గుర్ల వైపు నుండి విజయనగరం వైపు వస్తున్న ఒక ఆటోలో వెనుకన కూర్చున్న ఒక వ్యక్తి, పోలీసు తనిఖీలను చూసి, ఆటో దిగి, ఒక మూటతో పారిపోతుండగా, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేసారాన్నారు. విచారణలో సదరు వ్యక్తి తనది చీపురుపల్లి మండలం పేరిపి గ్రామమని, తన బంధువులైన పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన సారికి దుర్గారావు, సారికి సురేష్ మరియు ముంగిన అజిత్ కుమార్ కలిసి తన ఇంటికి చుట్టంగా వచ్చినారని, అందరూ చెడు వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి, డబ్బుల కోసం ట్రాన్సుఫార్మర్స్ దొంగిలించాలనే ఉద్దేశ్యంతో వారి కారులో అందరం కలిసి నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, చీపురుపల్లి, ఆంధ్ర, బొబ్బిలి పోలీసు స్టేషన్ల పరిధిలోని పలు ట్రాన్సుఫార్మర్స్ ను చోరీ చేసామని, దొంగిలించిన రాగి, అల్యూమినియం వైరులను వారు కొవ్వూరు తీసుకొని వెళ్ళిపోయి, తన వాటాగా 10 రాగి దిమ్మలను, 2 అల్యూమినియం దిమ్మలను ఇచ్చారన్నారు. వాటిలో మూడు దిమ్మలను సెప్టెంబరు 2న విక్రయించేందుకు ఆటోలో వెళ్ళుతుండగా నెల్లిమర్ల పోలీసులకు పట్టుబడినట్లు తెలిపినాడన్నారు. నిందితుడు ఎలక గణేష్ దాచిపెట్టిన మిగిలిన రాగి దిమ్మలను, అల్యూమినియం దిమ్మలను కూడా నెల్లిమర్ల పోలీసులు రికవరీ చేసారని, రికవరీ చేసిన రాగి, అల్యూమినియం దిమ్మల విలువు సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని, నిందితులు ఆరు పోలీసు స్టేషనులో 10 కేసుల్లో నేరాలకు పాల్పడినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మిగిలిన నిందితులు కూడా పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు పోలీసులకు పట్టుబడ్డారని, ప్రస్తుతం వారు కూడా రిమాండ్ లో ఉన్నారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన సిసిఎస్ సిఐ ఎ.సత్యన్నారాయణ, భోగాపురం సిఐ జి.రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్, సిసిఎస్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిసిఎస్ సిఐ ఎ.సత్యన్నారాయణ,భోగాపురం సిఐ జి.రామకృష్ణ, ఎస్బి సిఐ కే.కే.వి.విజయనాథ్, నెల్లిమర్ల ఎస్ఐ రామ గణేష్ మరియు సిసిఎస్ పోలీసులు పాల్గొన్నారు.

# గిరిజనులకు జీడి మొక్కల తంట

(మొదటి పేజీ తరువాయి)

తానవలస గిరిజనులకు ప్రభుత్వం జీడిమొక్కలను పంపిణీ చేసింది. సోమవారం వీటిని లబ్ధిదారులైన గిరిజన రైతులకు నేరుగా పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ ఉపాధి హామీ అధికారులు మాత్రం వీటిని ఆయా గ్రామాలకు వెళ్లే వెంకంపేట గ్రామ శివారు కూడలి వద్ద జీడి మొక్కలను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. తానవలస గ్రామానికి చెందిన మెల్లక ముసురు తో పాటు మరో ముగ్గురు రైతులకు మొక్కలను మంజూరు చేశారు. ఒక్కో రైతుకు 70 చొప్పున 280 మొక్కలను అందించారు. అయితే వీటిని క్షేత్రస్థాయిలో ఆయా రైతుల పొలాల వద్ద అందించాల్సి ఉన్నప్పటికీ అవేవీ చేయకుండా ఉపాధి హామీ అధికారులు మొండిగా వ్యవహరించి ముందుకు సాగారు. దీంతో గిరిజన రైతులు అద్దెవాహనంలో చేతి చమురు వదిలించుకొని వారి వారి గ్రామాలకు తీసుకెళ్లారు.

# ఎన్.టి.ఆర్ వైద్య (ఆరోగ్యశ్రీ) సేవలపై ఫిర్యాదులు వస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

గత 8 నెలల్లో 32 ఫిర్యాదులు అందాయని, వీటిలో ఎక్కువ కేసులు లబ్దిదారునుండి డబ్బులు తీసుకొని, మరల రిఫండ్ చేయడం జరిగిందని జిల్లా కో ఆర్డినేటర్ డా. అప్పల రాజు కలెక్టర్ కు వివరించారు. డబ్బులు ఎందుకు తీసుకోవలసి వచ్చింది, ఎందుకు రిఫండ్ చేయవలసి వచ్చిందని కలెక్టర్ ప్రశ్నించారు. ఆసుపత్రికు వచ్చే లోపలే ప్రాధమికంగా కొన్ని పరీక్షలు చేసుకొని కొంత మొత్తం ఖర్చు చేసి వస్తున్నారని, ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించినప్పటికీ ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ లో ముందు చెల్లించిన దానినే లబ్దిదారు చెపుతున్నారని, ఆసుపత్రుల ప్రతినిధులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ లబ్దిదారునికి ఇబ్బంది కలిగించే ఏ చర్యలైనా తప్పుగానే పరిగనించడం జరుగుతుందని తెలిపారు. ఇక పై ప్రతి నెల ఆరోగ్య శ్రీ కేసుల పై సమీక్షించడం జరుగుతుందని, ఈ సమావేశాలకు ఫిర్యాదు దారులు కూడా హాజరు జవాలని, ముఖా ముఖి మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఇంకేమైనా సమస్యలున్నాయా అని కలెక్టర్ అడుగగా ఆసుపత్రుల యజమానులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ బిల్లులు జిల్లాలో సుమారు 70 కోట్ల రూపాయల వరకు పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే కలెక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ సి.ఈ.ఓ తో ఫోన్ లో మాట్లాడి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలనీ కలెక్టర్ కోరారు. అందుకు ఆసుపత్రుల యాజమాన్యాలు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సమావేశం లో ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ అప్పల రాజు , డి.ఎం హెచ్ ఓ డా. భాస్కర రావు, ఇంచార్జ్ డి.సి.హెచ్.ఎస్ డా. గౌరీ రామ లక్ష్మి నెట్వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్



దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముందుగా భీమిలి పాత బస్టాండ్ , చిన్న బజారు, తోటవీధులో ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాలకి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. తర్వాత మాజీ మంత్రివర్యులు అవంతి శ్రీనివాసరావు భీమిలి క్యాంపు కార్యాలయం నందు వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఇన్చార్జి అయినటువంటి ముత్తెంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థంగా 3వ వార్డు వైయస్సార్ సిపి నాయకుల ఆధ్వర్యంలో భీమిలి మండలం నిడిగట్టు లో ఉన్నటువంటి శ్రీ సద్గురు సేవాశ్రమంలో వృద్ధులకు, తాళ్లవలసలో ఉన్నటువంటి లిటిల్ హగ్స్ పిల్లలకు అన్నప్రసాధములు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, కోంద్రు రామసూరప్పుడు, బోర నాగరాజు, అనపర్తి సూర్యప్రకాష్ రావు,బోని సంజీవరావు, చెల్లూరి గౌరీ నాయుడు, బాకీ రమణారెడ్డి, గేదెల సత్యనారాయణ, అసలాం ఖాన్,బర్రి రాజు, పీతల శంకర్రావు, వాసుపల్లి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేవీ సహకారంతో ఏరియల్ సీడింగ్

భీమునిపట్నం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్



భారత నావికాదళం సహకారంతో మిషన్ గ్రీన్ భీమిలి ఆధ్వర్యంలో భీమిలి సౌమ్యగిరి కొండవాలు ప్రాంతాల్లో విత్తన బంతులను, మరియు విత్తనాలను నావికాదళ హెలికాప్టర్ల ద్వారా చల్లడం జరిగింది. సుమారు కోటి విత్తనాలను, ఎనభై వేల విత్తన బంతులను శనివారం మరియు సోమవారం హెలికాప్టర్ల ద్వారా జారవిడిచారు. వేప, చింత, కానుగ, రావి, మర్రి మొదలగు వాటితో పాటు సపోటా, సీతాఫలం, దానిమ్మ, జామ మొదలగు ఫల వృక్షాల విత్తనాలను కూడా ఈ ప్రాంతాలలో వేశారు. ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు "ఏక్ పేడ్ మా కే నామ్" స్ఫూర్తిగా ఈ విత్తన బంతులను భీమిలి ఐ ఎన్ ఎస్ కళింగ ఉద్యోగులు, భీమిలి సన్ స్కూల్ మరియు విద్యాసాగనగర్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ భీమిలి ప్రతినిధులు తమకు సహకారం అందించిన భారత నావికాదళ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ గ్రీన్ భీమిలి వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు ముమ్మిడిశెట్టి ఆదిత్య, గుల్లల వెంకటేష్, ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ, పప్పు భారద్వాజ్, ఎం.టి.ఆచారి, వారణాసి శివ, అల్లబోయిన భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అశోకుని స్ఫూర్తితో పవన్ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 02, మేజర్ న్యూస్ :



చెట్లే జీవకోటికి ప్రాణరక్షక కవచాలు అని, అశోకుని స్ఫూర్తితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా బోయవీధి గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో మొక్కలు నాటి ఉదారతను చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పవన్ కళ్యాణ్ జన్మదినంను పురస్కరించుకొని గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు, అరసవిల్లి పోలిరాజులు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. 17 వ శతాబ్దంలోనే అశోకుడు చెట్ల యొక్క ఆవశ్యకత తెలియజేశారని అన్నారు. మొక్కలు నాటాలని, అవే మానవాళికి స్ఫూర్తిదాయకమైన జీవితానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అందుకే గ్రామంలో ఉండే గ్రామస్తులు, యువత సమక్షంలో ముఖ్యమైన ప్రదేశాల్లో మొక్కలు నాటామని అన్నారు. అందరూ భాగుండాలని, మొక్కల సంరక్షనతో గ్రామంలో స్ఫూర్తి దాయకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని గ్రామ పెద్దలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గురాన అయ్యలు ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్

జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పైడితల్లి అమ్మవారి దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో పలు వార్డులు , గ్రామాల్లో మొక్కలు నాటి, బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు...అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశ,ఆశయం ఎల్లప్పుడూ జనహితమే అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎప్పుడూ నిజాయితీతో, చిత్తశుద్ధితో శ్రమించే పవన్ కళ్యాణ్ ఆశయాలన్నీ నెరవేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో జనసేన నేతలు, వీర మహిళలు , జన సైనికులు, మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే బేబీ నాయన సొంత ఖర్చులతో

## ప్రధాన రహదారి మరమ్మతులు

బాడంగి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



బాడంగి గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టికి రావడంతో సోమవారం ఆ రోడ్డును పరిశీలించి తన స్వంత నిధులతో మరమ్మత్తులు చేయించారు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని, తమ ప్రభుత్వం ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్న నమ్మకం తమకు ఉందని, ఈలోగా ప్రజలు ఇబ్బంది పడకుండా తాను మరమ్మత్తులు చేయిస్తున్నానని ఎమ్మెల్యేతెలిపారుఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు , బాడంగిఎస్సై జె తారకేశ్వరరావుమండల కార్యదర్శి లచ్చుపతుల సత్యం , మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడుసర్పంచ్ కండి రమేష్ , ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు , యూత్ లీడర్ గుణుపూరు శ్రీనివాసరావు , ఎమ్మార్వో సుధాకర్రావు , ఎంపీడీవో ఆంజనేయులు, ఆర్ %డ% బీ అధికారులు పాల్గొన్నారు

## ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు వైఫల్యం

– పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి: సిపిఐ డిమాండ్



నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలపై 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగే ప్రచార, నిరసన కార్యక్రమాలకు సంబంధించి వాల్ పోస్టర్ ను సోమవారం నరసన్నపేట కేంద్రంలో విడుదల చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని అన్నారు. ధరలు నియంత్రణ లేకపోవడంతో పేద, సామాన్య,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేకసార్లు పెంచి సామాన్య ప్రజలకు అవస్థలకు గురి చేసిందని అన్నారు. జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

**డిమాండ్స్:** పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి– ధరల స్థిరీకరణకు బడ్జెట్లో తగు నిధులు కేటాయించాలి– అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి– ఆహార భద్రత చట్టం అమలు చేయాలి– పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలి– రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేయాలని పై డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నెయ్యల నారాయణరావు, సింహాద్రి భాస్కరరావు, చిన్న బాబు, రాము, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### 'హర్షవర్ధన్ ట్రస్ట్' ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

- ట్రస్ట్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం శుభ పరిణామం.

నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



సారవకోట మండలం గుమ్మ పాడు గ్రామంలో హర్షవర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో నరసన్న పేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ట్రస్ట్ నిర్వాహకులు, ఫౌండర్, చైర్మన్ కత్తిరి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' కార్యక్రమం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కోణేదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ హర్షవర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామమని, మొక్కలు సకల జీవులకు ప్రాణాధారమని, మొక్కల సంరక్షిస్తే ప్రకృతిని సంరక్షించడంలో భాగస్వాములు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్/చైర్మన్ కత్తిరి వెంకటరమణ,జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ టీడీపీ మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు టీడీపీ నాయకులు గొద్దు చిట్టిబాబు,రావడ కృష్ణ,రెడ్డి సతీష్ తదితర కూటమి నాయకులు, ఎంపీడీఓ బొడ్డేపల్లి మధుసూదన్,నరసన్నపేట మేజర్ పంచాయతీ ఈ. ఓ పల్లి ద్రాక్షయణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జే. శ్రీనివాస్, ఎస్ఐ దుర్గాప్రసాద్ తదితర అధికారులు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొని సుమారు 100 మొక్కలు నాటడం జరిగింది. అనంతరం మీడియాలో ప్రసాగిస్తూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులు.

## పర్యావరణపరిరక్షణ అందరి బాధ్యత



నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

ప్రకృతి పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని మొక్కలు మానవుని జీవిత గమనానికి అత్యంత ఆవశ్యకమైనవి అని నరసన్నపేట ఉప సర్పంచ్ కృష్ణబాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, టిడిపి లీగల్ సెల్ ప్రతినిధి రోణంకి కృష్ణం నాయుడు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న వీరు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, తెలుగుదేశం కూటమి నాయకులు, నరసన్నపేట మండల అధికారులు, పోలీస్ సిబ్బందిసచివాలయ సిబ్బంది కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్

-వైయస్సార్ వర్ధంతిలో మాట్లాడిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



పేదల పెన్నిధిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణం వైయస్సార్ కూడలి వద్ద

దివంగత మహానేత, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు చేసేందుకు వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంచి నేతగా గుర్తింపు పొందారని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ఐదు సంవత్సరాల మూడు నెలలు పాలించి ఈవేళ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నర%శీ%టే ఆయన పరిపాలన దత్తత అన్నారు. ప్రతి ఒక్క వర్గానికి, ప్రతి ఒక్క పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఒక్క వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఆయన బ్రతికుంటే ఈరోజు ఈ రాష్ట్రం రెండుగా విడిపోయి ఉండేది కాదని అన్నారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సంస్కరణలు ప్రజల మదిలో అలానే గుర్తుంటాయి అన్నారు. జల యజ్ఞం ద్వారా సాగునీటిని అందించి అపర భగీరథుడుగా పేరుగాంచారని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యానికి 108, 104, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టులు, మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు వంటివి సకాలంలో లబ్ధిదారులకు అందించిన ఘనత వైయస్సార్ కి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు, కోట వెంకటరమణ, నాలుగు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరామర్శ చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన



బాడంగి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

ఇటీవల పూడి వలస గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పూడి సూర్యనారాయణ మరణించారు తెంటు వారి మూడు తరాల నాయకత్వంలో పార్టీలో కీలక పాత్ర పోషించారు. సర్పంచ్ గా మూడుసార్లు ఎంపీటీసీగా ఒకసారి ప్రజలకు సేవలు అందించారు అటువంటి నాయకుడు మన మధ్య లేకపోవడం పార్టీకి తీరనిలోటు అని సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించిన బేబీ నాయన అన్నారు. టిడిపి పార్టీ తరఫున అండదండలు మీ కుటుంబానికి ఎల్లప్పుడూఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఇటీవల గజరాయుని వలస ఉప సర్పంచ్ తెర్లి కాము నాయుడు మాతృ మూర్తి అప్పలమ్మ మృతి చెందారు సోమవారం ఎమ్మెల్యే బేబీ నాయన గజరాయన వలస గ్రామం వెళ్లి కామునాయుడు స్వగృహం లో కలసి నివాళులర్పించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల టిడిపి పార్టీఅధ్యక్షుడు తెంటురవిబాబు కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు పూడి వలస గజరాయుని వలస నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వంతెన లేక ప్రజలకు ఇక్కట్లు

రామభద్రపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

మండల పరిధిలో కొత్త రేగ పాత రేగ మధ్య ఏడు వంపులు గెడ్డ మధ్య వతేనలేక ప్రజల చాలా ఇబ్బంది గురవుతున్నారు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గేడ్డ పొంగి ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి ముఖ్యంగా పాత రేగజడ్పీ హైస్కూల్ కు విద్యార్థులు రాలేకపోతున్నారు ఈ వంతెనకొన్న దశాబ్దాల నుండి అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వం లో ఈ వంతును మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో నిలిచిపోయింది ఎగువున కొండల్లో వర్షం పడడంతో ప్రవాహంఎక్కువడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు స్పందించి ఈ వంతెన నిర్మాణానికి కృషి చేస్తారని పాత రేగ సర్పంచప్రతినిధి గొట్టపుపైడిపూనాయుడు కొత్త రేగసర్పచి కిలపర్తి మురళి కోరుతున్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి – జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్



నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

"వనం-మనం" కార్యక్రమంలో భాగంగా ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రతి కుటుంబం ఒక మొక్క నాటాలని,ప్రతి కుటుంబం మొక్కని నాటే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన చేయాలని, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఉపాధి కూలీలతో ఇంటింటా మొక్క నాటి సంరక్షించే విధంగా తగు చర్యలు చేపట్టాలని మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చుని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపును పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మానవునిమనుగడకు మొక్కలు అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి పర్యావరణహితము కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు జనసైనికులు అందరూ కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వం ప్రజలు ఆశయాలు నెరవేర్చడానికి తన వంతు కృషితో ముందుకు సాగుతు ందని, ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చేందుకు జనసేన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని, జననాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని ఇటువ ంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తి కలిగించిందని ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ ఆశయాల సాధనే ధ్యేయంగా పనిచేస్తాం

– నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్

– నియోజకవర్గంలో ఘనంగా పవన్ దినోత్సవ వేడుకలు

నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



జనసేన అధినేత జననాయకుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, రోగులకు, వృద్ధులకుపండ్లు పంపిణీ, నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం లోభాగస్వాములు కావాలని, భూమిపై ఉన్న అన్ని జీవరాసులకి మొక్కలు జీవాధారం అని అటువంటి మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బలగ ప్రవీణ్ వ్యాఖ్యానించారు. నరసన్నపేట మండలం యారబాడు గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటిన నరసన్నపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బలగ ప్రవీణ్ కుమార్ వీరితో పాటుగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి ,టి. డి .పి.నాయకులు పూతి రమణ ,లింగాలపాడు జనసేన నాయకులు తడేల సత్య , యబాజి కుర్మరావు , కోటరుపల్లి జనసేన నాయకులు కడగల చంద్ర శేఖర్ , యారబాడు జనసేనా నాయకులు ఎన్ని శ్రీధర్, బూసాడ దేవనంద కుమార్, రామకృష్ణ, బుసాడ శంకర్, గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు రొట్లు పంపిణీ



రామభద్రపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రామభద్రపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమ వారం జనసేన మండల అధ్యక్షులు మహంతి ధనంజీ రావు ఆధ్వర్యంలో రోగులకు రొట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ విజనై నున్న నాయకుడిని రాష్ట్ర చరిత్రలో గ్రామపంచాయతీలకుఒకే రోజు గ్రామసభలు ఆగస్టు 23పెట్టడం సంతోషకరమైన విషయమని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడం కృషి చేస్తున్నారని అన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం వలన కాలుష్యం తగ్గుతుందని అన్నారు స్వాతంత్ర దినోత్సవం ప్రతిగ్రామపంచాయతీలో పండగలో జరిపేందుకు పంచాయతీ 10వేల రూపాయలు వేయడం చాలా సంతోషకరమైన విషయం తెలిపారు ఈ కార్యక్రమ ంలో జనసేన నాయకులు గొర్ల రామారావు మజ్జి సురేష్..పోలసురేష్ కనిమేరక రామకృష్ణ వెంకటేశు పవన్ జనసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఎస్,జి పిఎస్, యుపి ఎస్ లను రద్దు చేయాలి

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

ఏ పి టి ఎఫ్ నిరసన, డిమాండ్

బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గంగా అమలు చేయాలని చూస్తున్న సీపీఎస్, యుపీఎస్,జిపిఎస్ లను తక్షణమే రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలను ఏ పి టి ఎఫ్ డిమాండ్ చేస్తున్నదని , ప్రభుత్వాలు అప్రజాస్వామ్యంగా ప్రవేశ పెడుతున్న వివిధ పింఛను పథకాలను అడ్డుకునేల ఫెడరేషన్ శ్రేణులు ఉద్యమించాలని రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి పద్మావతి పిలుపునిచ్చారు. సోమవారం ఎపిటీఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సి పి ఎస్ స్థానంలో కేంద్రీకృత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని డిమాండ్ చేస్తూ గాంధీ బొమ్మ కూడలిలో, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శననిర్వహించారు. దుర్మార్గ పింఛను పథకాలైన సీపీఎస్,జిపిఎస్,యూపీఎస్ లను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. పింఛను విధానంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలనుతీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు తెలియచేసారు. సిపి ఎస్ జిల్లా అధ్యక్షులుఎల్లయ్య, జిల్లా కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేయాలని కొన్ని ఏళ్లుగా ఉద్యమాలు చేస్తుంటే కొత్తగా దాని స్థానంలో సీపీఎస్ కు మరికొన్ని హంగులు అద్ది యూపీఎస్ ను తీసుకొని రావటం ఉద్యోగ ,ఉపాధ్యాయులను మోసపుచ్చటమే అన్నారు. ఓ పి ఎస్ ను అమలు చేసేంతవరకు ఉద్యమిస్తూ పోరాడుతూనే ఉంటామని అన్నారు.బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల నెలవారీ జీతం నుండి ఎటువంటి పైకం వసూలు చేయకుండా పాతపింఛను విధానాన్ని అమలు చేయటమే ఆమోదయో గ్యమని మిగిలిన ఏ పింఛను విధానాన్నైనా అంగీకరించబోమని అన్నారు. ఫెడరే షన్ చేస్తున్న ఆందోళనలను గౌరవిస్తుమన రాష్ట్రం లో ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.నిరసన ప్రదర్శనలో లక్ష్మణ రావు,అర్ ఎన్ రాజు, బాల కృష్ణ ,రామ కృష్ణ, వెంకట రావు,రాము,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

రేగిడి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

మండలం లో ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి యుపి రాజు, హైకోర్టు అడ్వకేట్, జనసేన నాయకులు మామిడి ఆనందనాయుడు ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఉంగరాడ మెట్ట నుండి రేగిడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.రేగిడిలో కేక్ కట్ చేసి అనంతరం మెగా రక్తదాన శిబిరం, మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడి ఆనంద్ నాయుడు మాట్లాడుతూ మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనేక ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల మనస్సు గెలిచి 2024ఎన్నికల్లో వందశాతం స్ట్రైక్ రేట్ తో గెలుపొంది గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాజాం జనసేన నాయకులు పొగిరి శివ, రేగిడి మండల జనసేన పార్టీ సమన్వయకర్త రెడ్డి బాలకృష్ణ, మామిడి వేణుగోపాల్, వైభవ్ రాజు,వంశీరాజు,రవిరాజు, గౌతమ్, రఘు, అప్పలనాయుడు, గోవింద, వేణు, నాలుగు మండలాల జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్ల



ఆమదాలవలస పట్టణంలో, మండలంలో పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలకు యువకుల ఆధ్వర్యంలో పందిళ్లు ముస్తాబు చేస్తున్నారు. ఈ ఏడాది చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లను నమ్మరం చేస్తున్నారు ముమ్మరం చేస్తున్నారు. రకరకాల అలంకరణలతో చవితి ఏర్పాట్లకు పందిళ్ల ఏర్పాటు చేయడం పలువురిని ఆకట్టుకుంటుంది. విభిన్న ఆకృతిలో, సినీ సెట్టింగులు సైతం మురిపించే విధంగా చవితి పందిల్లు జరుగుతున్నాయి. పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా అతిపెద్ద వినాయకుడిని ఏర్పాటు చేసేందుకు కమిటీ సభ్యులు సన్నద్ధమవుతున్నారు. దీంతో చవితి వేడుకల సందడి ముందస్తుగానే కనిపిస్తుంది. గ్రామాల్లోని సైతం చిన్నారులు చవితి ఉత్సవాలకు సిద్ధం అవుతున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది.

# కొండెక్కిన లంబోదరుడు

– విగ్రహాలకు పెరిగిన డిమాండ్

– ఏర్పాట్లలో నిర్వాహకులు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3, మేజర్‌న్యూస్:



గణపతి బొప్పా మోరియా అంటూ సాగే ఆధ్యాత్మిక, ఐక్యతా ఉత్సవానికి ఇంకా 5రోజులు మాత్రమే ఉండడంతో ఉత్సవాల ఏర్పాట్లలో అందరూ నిమగ్నమయ్యారు. వినాయక విగ్రహాల ధరలు ఈ యేడాది అధికంగా పలుకుతున్నాయి. వీటి తయారీకి వినియోగించే ముడిసరకు, అలంకరణ సామగ్రి ధరలు గతంలో కంటే 50శాతం మేరకు పెరిగాయి. వేరే ప్రాంతాల సామగ్రిని తెచ్చేందుకు రవాణా చార్జీలు, కూలీల రేట్లు అధికమయ్యాయి. వీటన్నింటి ప్రభావం విగ్రహాల పైనా పడుతోంది. ఎక్కువమంది, 10, 12, 14 అడుగుల ఎత్తు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. 10 అడుగుల విగ్రహాల ధర గతంతో రూ. 10వేలు ఉండగా ఇప్పుడు రూ. 16వేలు వరకు ఉంది. ఎత్తు, అలంకరణను బట్టి ధరలు ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ వినాయకచవితికి 8 నెలలకు ముందే పనులు ప్రారంభించాం. ఈ సారి విగ్రహాలకు డిమాండు బాగుంది అని కోటబొమ్మాళితో విగ్రహాలను తయారు చేశామని తయారీదారు కాశీనాద్ తెలిపారు. వీధుల్లో మండపాల ఏర్పాటు ఖర్చులు తడిపి మోపెడవుతున్నాయి. 10 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవుతో మండపానికి అయ్యే ఖర్చు రూ. 20వేలకు పైమాటేనని, విద్యుద్దీపాలంకరణ, స్టేజి ఇతర పరికరాల కోసం అధనంగా వెచ్చించాల్సిందేనని. దీనికితోడు తాత్కాలిక విద్యుత్ సరఫరా, ఇతర అనుమతుల కోసం నిర్ణీత రుసుములు చెల్లించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు.

## అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్న సమారాధన

- పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన సందర్భంగా..,అన్న క్యాంటీన్ వద్ద,పేదలకు "అన్నసమారాధన" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,బొబ్బిలి శాసనసభ్యులు బేబీనాయన పాల్గొని,పేదలకు ఆహారాన్ని వడ్డించారు.300 పైచిలుకు ప్రజలు ఈ కార్యక్రమంలో తృప్తిగా భోజనాలు చేశారు.

## పోషణ మహా కార్యక్రమం పై విస్తృత ప్రచారం

తెర్లాం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న పోషణ మహా కార్యక్రమం పై స్థానిక అంగనవాడి కేంద్రం –5 కార్యకర్త పై శ్రీదేవి ఆధ్వర్యంలో గృహ సందర్శన చేశారు. ఈ సందర్భంగా కార్యకర్త శ్రీదేవి తల్లులు గర్భిణీలు బాలింతలు వారు తీసుకోవలసిన ఆకుకూరలు పోషక విలువలపై సమగ్రమైన సమాచారాన్ని అందించారు బిడ్డకు తల్లిపాలు ఎంత అవసరమో. తల్లులు గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన పదార్థాలు తీసుకోవడం కూడా అంతే అవసరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషణ మహా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు ఆయా బోను లక్ష్మి తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పూసపాటిరేగ, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పూసపాటిరేగలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఎన్డీఏ కోటమ నాయకులతో కలిసి ఎమ్మెల్యే లోకం మాధవి నిర్వహించారు. ఎమ్మెల్యే లోకం మాధవి ముందుగా తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు, జనసేన నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేశారు. ఇదే కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ జలపారి శివ సమకూర్చిన మహా అన్న ప్రసాదాన్ని ఎమ్మెల్యే లోకం మాధవి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించాలని, రాష్ట్ర ప్రగతి కోసం మరిన్ని భవిష్యత్ కార్యక్రమాలు చేపట్టే విధంగా పవన్ కళ్యాణ్ కు శక్తినివ్వాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోవింద, ఎంపీడీవో రాధిక, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ,నాయకులు పతివాడ శ్రీనివాసరావు, మహంతి శివ, కొప్పెర్ల సర్పంచ్ శంక బత్తుల సత్తిబాబు, బూర్ల విజయ శంకర్, జమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలే ప్రాణాధారం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



మొక్కలను నాటడం ద్వారా సమస్త మానవాళికి ప్రాణాధారం కల్పించిన వారము అవుతామని జనసేన నాయకులు లోకం ప్రసాద్ అన్నారు. మండలంలోని పూసపాటి పాలెం పంచాయితీలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకం ప్రసాద్ మాట్లాడుతూ సమస్త ప్రయాణ కోటి మునుగడుకు మొక్కలే జీవనాధారం అని ప్రతి ఒక్కరం మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హుదూత సమయంలో కోల్పోయిన వృక్ష సంపదను భర్తీ కావాలంటే మరలా మొక్కలను నాటి వాటిని పరిరక్షించడమే మన అందరి ముఖ్య కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు స్వామి నాయుడు, జనసేన నాయకులు జుత్తాడ పైడిరాజు, జయరాం, లెంక అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దశపర్ణి ద్రావణంపై రైతులు అవగాహన

బాడంగి, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:




మండలంలోని ముగడ గ్రామంలో దశపర్ణి ద్రావణం పదిమంది రైతుల వరి పొలాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం స్ప్రే చేయడం జరిగింది దీని ఉపయోగాలు రసం పీల్చే పురుగులు చిన్న పెద్ద పురుగులకు నివారణకు చేను ఏపుగా పెరుగుటకు పనిచేస్తుందని మరియు టి సింహాచలం జోగినాయుడు తదితర రైతులకు నేమాస్త్రం రసము పీల్చేర్ చిన్న చిన్న గుడ్లు నివారణకు ఉపయోగ పడుతుందని తయారు చేసారు, సుడిదోమ నివారణకు తూటికాడక సాయం.టి అప్పలనాయుడుని రైతుకు తయారు చేయడం జరిగింది.సుడిదోమ నివారణకు పనిచేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వి ఏ ఏ ప్రసాద్ గారు. ఐ.సి.అం.పి.ఎస్.టి కుమారి.యమ్మ అన్నపూర్ణ రైతులు పాల్గొన్నారు

## ఎల్ఐసి ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి

**69వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భం**



పార్వతీపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

దేశంలో ప్రజలకు అత్యంత సేవలందించే సంస్థగా జీవిత బీమా సంస్థ ముద్ర పడిందని ప్రజల ఆధార అభిమా నులతో గత 68 ఏళ్లుగా దేదీప్యమానంగా వెలుగొ ందుతూ అనునిత్యం ప్రజలకు సేవలందిస్తూ పొందుతుందని ఆ సంస్థ సీనియర్ బిజినెస్ అసోసియేట్ ఎం.వి ప్రదీప్ తెలిపారు. 68 వసంతాలు పూర్తిచేసుకుని జీవిత బీమా సంస్థ 69వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంలో సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వి శ్రీనివాస్, ఏడియం ఎం శివకుమార్ లతో కలిసి ఎల్ఐసి 69వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎల్ఐసి కార్యాల యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇన్నేళ్లపాటు ఆదరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నమ్మకము ధైర్యము భరోసా యే ప్రధానంగా ఎల్ఐసి సంస్థ అన్నివేళలా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల ముందు నిలిచిందని ఆ పట్టుదలతోనే ప్రజలకు మరిన్ని సేవలను చేరువ చేసేందుకు ఆ క్రమంలో ప్రజల ఆర్థిక అవసరాలు కుటుంబ శ్రేయస్సు దృష్ట్యా నూతన పాలసీలను అందుబాటులోకి తీసుకు వస్తుందని గుర్తు చేశారు.అందులో భాగం గానే స్థానిక కార్యాలయంలో కస్టమర్ సర్వీస్ కేంద్రాన్ని ప్రత్యేకంగా పాలసీదారుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మీదట కూడా ఇదే ఆదరణతో సంస్థను ముందుకు నడిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎల్ఐసి అధికారులు సిబ్బంది పాల్గొంటూ సంస్థలు సుదీర్ఘ కాలం పాటు విశేష సేవల ందించిన అసోసియేట్ ప్రదీప్‌కి దుస్సాలులతో సత్కరించి ఆనందాన్ని పంచుకున్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:

జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జి గిరడ అప్పలస్వామి మరియు యువ నాయకులు పెద్దింటి మనోజ్(బాబీ)ఆధ్వర్యంలో,బొబ్బిలి జనసేన కార్యాలయం వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని మరియు పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి శాసనసభ్యులు బేబీనాయన హాజరయ్యారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను,మెమొంటోలను అందించారు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.పవన్ కళ్యాణ్ అభిమానులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు

సాలూరు రూరల్, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని మండలంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పలు స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం ఉదయం సాలూరు మండలంలోని కర్ర వలస పంచాయతీ గ్రామంలో ఆ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పాచిపెంట మండల కేంద్రం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆనందంగా జరిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ప్రదీప్, నవీన్ కర్ర వలస తోటవలస కొత్తవలస గ్రామాల అభిమానులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి

**- వైయస్ పాలనరాష్ట్ర చరిత్రలో ఒక స్వర్ణ యుగం-ఇచ్చిన మాట తప్పని మడమ తిప్పని మహానేత వైయస్**

**-ఘనంగా వైయస్సార్ 15వ వర్ధంతి- కూటమిసూపర్ సిక్స్ అమలు ఎప్పుడు?- ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రజలు**



నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడు.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని లిమాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. సోమవారం వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ కేంద్రం లోని వైయస్సార్ కూడలి వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన కాలం ప్రజలకు ఒక స్వర్ణ యోగమని అభివర్ణించారు. సంక్షేమ కార్యక్రమాలకు ఆయన ఆరాధ్యుడని.. అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయనను గుండెల్లో పెట్టుకుని ఇప్పటికీ మరువలేకపోతున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ,, 108, ఇందిరమ్మ ఇల్లు, అర్హత ఉన్నవారికి రేషన్ కార్డులు పెన్షన్లు వంటి ఎన్నో పథకాలు ఆయన గుర్తుచేస్తాయని చెప్పుకొచ్చారు. మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఆశయాలు సాధన కోసం ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరసన్నపేట వైసిపి కార్యాలయంలో అలాగే పిన్నింటి పేటలో, ఈదులవలస గ్రామాల్లో వైయస్సార్ పూలమాలవేసి నివాళులర్పించారు.

**సూపర్ సిక్స్ పథకాలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు:** వైయస్సార్ పథకాలు కూడా కూటమి ప్రభుత్వం ఇచ్చేలా కనిపించడం లేదని కృష్ణదాస్ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలు కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయక పోవడం శోచనీయమని.. ప్రజలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ అమల కోసం ఎదురుచూస్తున్నారని త్వరగా ఎన్నికల హామీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయాలని కృష్ణ దాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోరాడ చంద్రభూషణ గుప్త, రాజాపు అప్పన్న, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పోట్నూరు సాయి ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువెల్లి రమణి, వార్డ్ మెంబర్లు ముద్దాడ అప్పలనాయుడు, ఇప్పిలి నీలం, శీర లక్ష్మీనారాయణ, గనగళ్ల శ్రీనివాస్, మండల పరిషత్ విప్ వైశ్యరాజు కేశవరాజు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సవర శైలజ, అటవీ శాఖ మాజీ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షులు తోట భార్గవ్, కనపల అరవింద్, సర్పంచులు , ఎంపీటీసీలు నేతింటి రాజేశ్వరరావు, దాము మన్మధరావు అల్లు అసిరి నాయుడు, ఆడంగి సూర్యనారాయణ, ఊట రాజు, గొండు విశ్వనాథం, సర్పంచుల సంఘం అధ్యక్షులు యాబాజి రమేష్, ఎస్పీ నాయుడు అవ్వ రవి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాగోటి ప్రభాకర్ రావు, కనపల శేఖర్ రావు, ధర్మాన బువ్వాజీ, తోపాటు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ అభిమతం

**-పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానం**

ఆమదాలవలస, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క జనసేన కార్యకర్త నడుచుకోవాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామ్ మోహన్ రావు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో వన్ వే జంక్షన్ వద్ద పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం, డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు చెబుతూ కేకులు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిలబడిన నిజమైన హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా తన పుట్టినరోజున రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటాలని పిలుపునిచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవులను పెంచాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వివరించారు.జనసేన కార్యకర్తలు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ, రాష్ట్రంలో ఒక్క రోజులోనే 13వేల గ్రామసభలు నిర్వహించిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని విధంగా 21 ఎమ్మెల్యేలు, రెండు ఎంపీ సీట్లు గెలిచికొని దేశ రాజకీయాల్లోనే ఒక గొప్ప చరిత్రను సృష్టించారని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆలోచనలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని, అందులో పని చేస్తున్న ప్రతి ఒక్క జనసేన కార్యకర్త పవన్ కళ్యాణ్ ఆలోచనకు అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం..ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**పాచిపెంటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**



పార్వతీపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పాచిపెంట మండలంలో జనసేన నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.రక్తదాన శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పాచిపెంట సంతోషి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం మీసేవ కోడలి స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద జనసేన నాయకులు జద్దు శ్రీనివాస రావు,పత్తి వెంకటేష్, ఉమామహేశ్వరరావు తదితరులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 22 మంది యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు. వైద్యశాఖ అధికారులు రోగులకు వారి సేవలు అందించారు.ఆసుపత్రి లో 100 మంది కి పండ్లు పంపిణీ చేశారు.మండల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులు కార్యకర్తలు నాయకులు కలిసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు.అనంతరం మీ సేవ ఎదురుగా కమ్యూనిటీ హాలు వద్ద డొక్కా సీతమ్మ గారి అన్నదానం తొమ్మిది వందలమంది పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. మండల నాయకులు గొర్లె జగదీశ్వరరావు ఆధ్వర్యంలో విశ్వనాధపురం గ్రామం నుంచి పాచిపెంట గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భారీ ఎత్తున యువత పాల్గొన్నారు. గతంలో కంటే ప్రస్తుతం మండలంలో జనసేన పార్టీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఆ పార్టీ వైపు పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు.ఈ కార్యక్రమం కు అజయ్, సతీష్, మోహన్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ఎల్. ఐ .సి 68వ వార్షికోత్సవాలు

నరసన్నపేట, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 68 వ వార్షికోత్సవం స్థానిక బ్రాంచ్ ఆఫీస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం నేతాజీ అధ్యక్షతన జరిగిన సభలో నరసన్నపేట, పోలాకి మండలాల డిప్యూటీ తహసీల్దారులు శరత్, పి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. ప్రమీల ప్రారంభించారు పోలాకి డిప్యూటీ తహసిల్దార్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే కలిగే ఆర్థిక ఇబ్బందులను తాత్కాలికంగా అధిగమించడానికి బీమా తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ భీమా చేయించుకోవాలని భీమా అనే పదం ఎల్ఐసి ఏజెంట్ గుర్తు చేసేదిగా ఉందని అన్నారు. నరసన్నపేట డిప్యూటీ తహసిల్దార్ శరత్ మాట్లాడుతూ మనిషి జీవితంలో వచ్చే ముఖ్యమైన అవసరాలు తీర్చే విధంగా ఎల్ఐసి పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం నేతాజీ మాట్లాడుతూ నరసన్నపేట బ్రాంచ్ ఆరు మండలాల పరిధిలో ఉన్న ప్రజలందరికీ భీమా సేవలు అందజేయడానికి కృషి చేస్తుందని అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఎల్ఐసి పరిరక్షణకు ప్రీమియంలపై జిఎస్టి ఎత్తివేత కొరకు అందరి సహకారంతో పోరాడుతామని, పాలసీదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఎల్ఐసి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయ సిబ్బంది, డివో లు, సీనియర్ ఏజెంట్లు పాలసీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వై.యస్.ఆర్ వర్ధంతి

**- వై.యస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి**



బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:

దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా బొబ్బిలి పట్టణంలో గల అమ్మిగారి కోనేరు వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు నాయకులతో కలిసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు.అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతీ పేదవాళ్ల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఆయన ఖ్యాతిని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న అతి కొంత కాలంలోనే పరిపాలనకే వన్నెతెచ్చిన మహానాయకుడు వైయస్సార్ అని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర ప్రారంభించి కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి 2004వ సంవత్సరంలో ఇటు ఉమ్మడి రాష్ట్రంలో అటు కేంద్రంలో అధికారంలోకి తెచ్చిన దమ్మున్న నాయకుడు అని అన్నారు. రైతుల కోసం వ్యవసాయానికి ఉచిత విద్యుత్,పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం,విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ ఇలాంటి గొప్ప పథకాలను అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు.అలాంటి గొప్ప నాయకుడ్ని ప్రతిఏటా మనం స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు,వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, తూముల రామ సుధీర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు,కో-ఆప్షన్ సభ్యులు,పట్టణంలో గల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

**రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**

పార్వతీపురం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను కారణంగా నీట మునిగిన ప్రాంతాలలో వార్త బాధితులకు సహాయక చర్యలు పాల్గొనాలని టిడిపి జనసేన పార్టీల నాయకులకు కార్యకర్తలకు మంత్రి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విజయవాడ గుంటూరు వరద ప్రాంతాలలో వరద బాధితుల సహాయక చర్యలలో మంత్రి పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా వేడుకలు ఎంతో ఆనందంతో జరుపుకోవాలని అనుకున్నాం.కానీ నేడు రాష్ట్రం విపత్తులలో భారీ వర్షాలు కారణంగా కొన్ని చోట్ల అతలా కుతలంగా ఉండటం చేత ఆ సహాయక చర్యలలో అందరం కలసి పాల్గొనాలని జనసేనాని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తుఫాన్, వరద బాధితులకు అండగా నిలవాలని, సహాయక చర్యల్లో పాల్గొని వారికి బాసటగా నిలుద్దామని రాష్ట్ర మంత్రి కోరారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కురుపాం: ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి**



కురుపాం, సెప్టెంబర్ 2, మేజర్‌న్యూస్:

కురుపాం నియోజకవర్గంలో, కురుపాం జనసేన మండల అధ్యక్షుడు వంశీ జనసేన సమన్వయకర్త కండ్రిక మల్లేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ శ్రీమతి తోయక జగదీశ్వరి వీరేశ్ చంద్ర దేవ్ హాజరయ్యారు .ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి పెద్ద కొడుకు పవన్ కళ్యాణ్ గారిని అని కొనియాడారు. అలాగే వీరేశ్ చంద్ర దేవ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేసే సేవలు మరువలేనివి అని తెలియజేశారు. ఏ జనసైనికులకు జనసేన నాయకులకి ఎప్పుడూ అండగా ఉంటానని వారి సేవలు మరువలేనివి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోయక జగదీశ్వరి తో పాటు రాష్ట్ర కార్యదర్శి వీరేశ్ చంద్ర దేవ్ కృష్ణ బాబు టీడీపి మండల అధ్యక్షుడు కొండయ్య జనసేన నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ చేశారు అనంతరం కురుపాం హాస్పిటల్ లో రోగుల యొక్క పరిస్థితులను తెలుసుకొని ఎమ్మెల్యే జగదీశ్వరి వీరేశ్ చంద్ర దేవ్ చేతుల మీదుగా రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు.

## ఎట్టకేలకు మంచినీటి ట్యాంకు లో క్లోరినేషన్

**అపరిశుభ్రత, నాచు బయటపడిన తరువాత కళ్ళు తెరుచుకున్న అధికారులు**

బొబ్బిలి, సెప్టెంబర్ 02, మేజర్‌న్యూస్:



పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాల్సిన మంచినీటి ట్యాంకు లో నాచు, అపరిశుభ్రత ఉన్నట్లు బయటి పడిన తరువాత ఎట్టకేలకు సిబ్బంది కళ్ళు తెరుచుకున్నారు. ఈ మేరకు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల ప్రజలకు సురక్షిత త్రాగు నీరు అందించుటలో భాగముగా ఇఎల్ఎస్ఆర్‌లను షెడ్యూల్ ప్రకారము క్లీనింగ్ చేయుట జరుగుచున్నది. షెడ్యూల్ లో భాగముగా సోమవారం పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న 910 కెల్ ను శుభ్రపరచుట జరిగినది. ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించుటకు ప్రతిరోజు రేసిడ్యువల్ క్లోరిన్, పి హెచ్ లెవెల్స్, టీడీఎస్ మరియు బ్యాక్టీరియా టెస్టులు క్షేత్ర స్థాయిలో చేయుట జరుగుచున్నది. ప్రతినెలా ఒకసారి వివిధ ప్రాంతములలో వాటర్ శాంపిల్స్ సేకరించి రీజనల్ టెస్టింగ్ ల్యాబ్ విశాఖపట్నం వారికి పంపించి రిజల్ట్ తీసుకుంటూ బొబ్బిలి పురపాలక సంఘ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు ఇవ్వటం జరుగుచున్నదని తెలిపారు.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

బొబ్బిలి, సెప్టెంబర్02, మేజర్‌న్యూస్:



పోషకాహర మాసోత్సవాలు ఇందిరమ్మ కొలనీ లో ప్రారంబి ంచటం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు. చిరుధాన్యాలు తో వంటల ప్రదర్శన పెట్టటం జరిగినది. ఇద్దరు గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ తెంటు పార్వతి, మెడికల్ ఆఫీసుసర్ జి. సాయికుమార్, సూపర్ వైజర్స్ అరుణా, నిర్మల, మహిళా పోలీస్, ఏఎన్ఎం. ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్స్ పుష్ప, నీరజ. సాయమ్మ. వసంత మరియు తల్లులు హాజరయ్యారు.

## ప్రజల గుండెల్లో దేవుడు వైయస్సార్

**ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు**



రామభద్రపురం, సెప్టెంబర్02, మేజర్‌న్యూస్:

దిగివంత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు జడ్పిటిసి అప్పికొండ సరస్వతి అన్నారు మండలంలో వాడవాడలో వైయస్సార్ అభిమానులు సోమవారం వైయస్సా రాజశేఖర్ రెడ్డివర్ధితికార్యక్రమం ఘనంగా నిర్వహించారు మండలం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపూ లక్ష్మణరావు జడ్పిటిసి అప్పికొండ సరస్వతి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు దివంగత నేత రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు అప్పికొండ లక్ష్మనాయుడు మండల జేసీఎస్ కన్వీనర్చింతల సింహాలనాయుడు పాల సొసైటీ అధ్యక్షులుచొక్కాపూ రామకృష్ణ వైస్ ఎంపీపీ బెల్లన ప్రసాద్ వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు దర్రు పైడ్రాజు కటికి చిన్నారావు డబ్బ్యూ రాయులు కిరళ చంద్రశేఖర్ కామేశ్వరరావు పువ్వుల నారాయణరావు గొట్టాపూపైడిపునాయుడు బి వి ఎస్ ప్రకాష్ రావు వైఎస్ఆర్సిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు